# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 19 సంచిక : 129 | సోమవారం 12, జనవరి 2026 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## రాజకీయాల్లో వారసత్వాన్ని ప్రోత్సహించొద్దు

సంప్రదాయాలే నిజమైన వారసత్వం
ప్రకృతితో కలిసి జీవిస్తేనే భవిష్యత్తు సురక్షితం
మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

హైదరాబాద్, (ప్రజాస్వరం): రాజకీయాల్లో వారసత్వాన్ని ప్రోత్సహించడం తనకు ఇష్టం ఉండదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. అందుకే తన కుమారుడు, కుమార్తెను రాజకీయాల్లోకి తీసుకురాలేదన్నారు. పిల్లలకు మనం ఇవ్వాల్సిన అసలైన సంపద సంస్కృతి, సంప్రదాయాలేనని చెప్పారు. ముచ్చింతల్‌లో స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటలన్నీ ఇంటికి చేరే సమయంలో సంక్రాంతి పండుగను జరుపుకుంటామని వెంకయ్యనాయుడు చెప్పారు. ఇటీవల వాతావరణ మార్పులతో రుతువులు మారుతున్నట్టు అనిపిస్తున్నప్పటికీ, ఎన్ని మార్పులు వచ్చినా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. మన భవిష్యత్ బాగుండాలంటే ప్రకృతితో ..మిగతా 2లో



## కేరళలో బీజేపీ అధికారంలోకి వస్తుంది

తిరువనంతపురం
విజయమే కీలక మైలురాయి
కేంద్ర హోం మంత్రి అమిత్ షా


02

## పవన్ వారి కోసమే వేషం మార్చుకున్నారు

మోదీ, అమిత్ షా మెప్పు
కోసమే ఈ నినాదం అని విమర్శ
మూడు పెళ్లిళ్లు చేసుకున్న వ్యక్తికి ఆ
ధర్మంపై మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్య


02

# తెలంగాణ ప్రజల ఆస్తి కరిగిపోతోంది

కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ కుదేలు
ఆరు గ్యారంటీలు పక్కన పెట్టేసిన రేవంత్
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, (ప్రజాస్వరం): కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైందని, తెలంగాణ ప్రజల ఆస్తి కరిగిపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. బండ్లగూడ మాజీ మేయర్ ..మిగతా 2లో



## ఇందిరమ్మ ఇళ్లకు ప్రతి వారం బిల్లులు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి
గోదావరిఖనిలో మంత్రుల పర్యటన
రూ.175 కోట్లతో
అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హైదరాబాద్, (ప్రజాస్వరం): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి వారం బిల్లులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గోదావరిఖనిలో పర్యటించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ ..మిగతా 2లో



## జల వివాదాలపై సీఎం రేవంత్ ప్రతిపాదన భేష్..

జల వివాదాలపై సీఎం రేవంత్ రెడ్డి
ప్రతిపాదనను స్వాగతిస్తున్నామన్న
సీపీఐ రామకృష్ణ
సమస్య పరిష్కారానికి రెండు ప్రభుత్వాలు
లోతుగా చర్చించాల్సిన అవసరం ఉందని వెల్లడి
ముఖ్యమంత్రులు ఇద్దరూ సమావేశమై
చర్చించాలన్న రామకృష్ణ

02


## శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది

థియేటర్లలో కాదు..
సచివాలయంలోనే
'సస్పెన్స్ థ్రిల్లర్' నడుస్తోంది
కెట్ రేట్లపై హరీష్ సెటైర్లు
మంత్రికే తెలియని నిర్ణయాలు?
హైకోర్టు హెచ్చరికల గుర్తు
సామాన్యుడికి అదనపు భారం



హైదరాబాద్, (ప్రజాస్వరం): తెలంగాణలో సినిమా టికెట్ ధరల పెంపు వ్యవహారం ఇప్పుడు రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఈ అంశంపై స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ..మిగతా 2లో

## బానిసత్వంతో సోమనాథ్ ప్రాముఖ్యత విస్మరించారు

చరిత్రనే తుడిచేసేందుకు ప్రయత్నించారు
గత ప్రభుత్వాలపై ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు
సోమనాథ్ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు
ప్రధాన ఆకర్షణగా నిలిచిన శౌర్య యాత్ర
108 గుర్రాలతో భారీ ప్రదర్శన


హైదరాబాద్, (ప్రజాస్వరం): ప్రసిద్ధ సోమనాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బానిస మనస్తత్వంతో సోమనాథ్ ఆలయ ప్రాముఖ్యతను విస్మరించారని ..మిగతా 3లో



## ఎస్‌ఎల్‌బీసీ పనులు ప్రారంభించం

అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు
అత్యాధునిక టెక్నాలజీతో తవ్వకాలు
సిబ్బందికి 25 శాతం అదనపు వేతనం

హైదరాబాద్, (ప్రజాస్వరం): ఎస్‌ఎల్‌బీసీ పనులను యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎస్‌ఎల్‌బీసీ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్‌తో పాటు పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు. సొరంగం తవ్వకాల్లో ..మిగతా 3లో



## జనసేనతో పొత్తు అవసరం లేదు

మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం
తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతాం
బీజేపీ చీఫ్ రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, (ప్రజాస్వరం): తెలంగాణలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. జనసేన పార్టీతో ఎలాంటి పొత్తు అవసరం లేదని, తమ పార్టీ ఇక్కడ బలంగా ఉందని ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. ఆదివారం
రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో తమ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పరిస్థితుల ఆధారంగానే అక్కడ పొత్తు ఏర్పడిందని, కానీ తెలంగాణలో అలాంటి ..మిగతా 2లో





## రాజకీయాల్లో వారసత్వాన్ని ప్రోత్సహించొద్దు

మొదటిపేజీ తరువాయి

కలిసి జీవించాల్సిన అవసరం ఉందని అన్నారు. భారతీయ పండుగలన్నీ ప్రకృతితోనే ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. మూలాలను మర్చిపోకూడదనే ఉద్దేశంతోనే ప్రతి ఏడాది స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఇలాంటి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తన పిల్లలకు వారసత్వంగా స్వర్ణభారత్ ట్రస్ట్‌నే ఇస్తున్నానని, ఈ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని తన కుమార్తెకు చెప్పినట్టు వెల్లడించారు. హైదరాబాద్ అద్భుతమైన నగరంగా ఎదిగిందని ప్రశంసించిన వెంకయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఇలాంటి నగరం అవసరమన్నారు. హైదరాబాద్‌లా అమరావతి కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఏపీ రాజధాని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందనే నమ్మకం తనకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు, సినీనటుడు బ్రహ్మానందం సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## కేరళలో బీజేపీ అధికారంలోకి వస్తుంది

- **తిరువనంతపురం విజయమే కీలక మైలురాయి**
- **కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

కేరళ, (ప్రజాస్వరం):

కేరళలో బీజేపీ ఏదో ఒక రోజు అధికారంలోకి వస్తుందని, కేరళకు బీజేపీకి చెందిన నేత సీఎం అవుతారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. తిరువనంతపురం బీజేపీకి రాజకీయంగా కీలక మైలురాయిగా మారిందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన తిరువనంతపురం నగరపాలక ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 50 స్థానాలు గెలుచుకుని ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లు, పార్టీ ప్రతినిధులతో అమిత్ షా సమావేశమై కేరళ అభివృద్ధికి బీజేపీ అమలు చేయబోయే భవిష్యత్తు ప్రణాళికలపై ప్రసంగించారు. "ఈ విజయం మన లక్ష్య సాధన దిశగా వేసిన కీలక అడుగు. మన పార్టీకి చెందిన వ్యక్తి ఏదో ఒక రోజు కేరళకు సీఎం అవ్వడం ఖాయం. రాష్ట్రాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయడంతో పాటు జాతి వ్యతిరేక శక్తుల నుంచి కాపాడటం ఎన్డీయే నేతృత్వంలోనే సాధ్యం" అని షా స్పష్టం చేశారు.

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడమే ప్రధాని నరేంద్ర మోడీ ఆశయమని, అందుకు కేరళ అభివృద్ధి కీలకమని అమిత్ షా తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రభావం తగ్గుతోందని, దేశంలో కాంగ్రెస్ పార్టీ కూడా క్రమంగా కనుమరుగవుతోందని వ్యాఖ్యానించారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో 45 ఏళ్లుగా కొనసాగుతున్న వామపక్ష పాలనకు ఈ ఫలితాలు గట్టి ఎదురుదెబ్బగా మారాయని షా అన్నారు. మొత్తం 101 వార్డుల్లో ఎల్‌డీఎఫ్ 29 స్థానాలకే పరిమితమవగా, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 50 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించిందని వివరించారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో కొత్త దిశను చూపిస్తుందని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది

మొదటిపేజీ తరువాయి

తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం రాష్ట్రంలో థియేటర్ల కంటే సచివాలయంలోనే ఒక పెద్ద 'సస్పెన్స్ థ్రిల్లర్' సినిమా నడుస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలపై భారం మోపుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఉన్న గందరగోళాన్ని ఆయన ఎండగట్టారు.

సినిమా టికెట్ల ధరలు పెంచుతూ ఒకవైపు ప్రభుత్వం జీవో (GO) జారీ చేస్తుంటే, మరోవైపు సంబంధిత సినిమాటోగ్రఫీ మంత్రి తనకు ఈ విషయం తెలియదని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందని హరీష్ రావు పేర్కొన్నారు. "సాక్షాత్తు ఒక క్యాబినెట్ మంత్రికే తెలియకుండా ఆయన శాఖలో ఇంత పెద్ద నిర్ణయం ఎలా జరిగిపోతుంది?" అని ఆయన ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రికే సమాచారం లేకపోతే, అసలు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న అదృశ్య శక్తులు ఎవరని ఆయన నిలదీశారు.

టికెట్ల పెంపు విషయంలో గతంలో హైకోర్టు ప్రభుత్వానికి మొటికాయలు వేసిన విషయాన్ని హరీష్ రావు గుర్తు చేశారు. కోర్టు ఆదేశాలను పక్కన పెట్టి, ప్రజల జేబులకు చిల్లు పెట్టేలా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సోచనీయమని మండిపడ్డారు. ప్రభుత్వంలోని వివిధ విభాగాల మధ్య సమన్వయం లోపించిందని, ఎవరికి వారు ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సామాన్యుడి వినోదంపై కూడా ప్రభుత్వం పన్నుల భారం మోపుతోందని హరీష్ రావు విమర్శించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయం వల్ల సగటు సినిమా ప్రేక్షకుడు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తీరు మార్చుకుని, పారదర్శకమైన పాలన అందించాలని ఆయన డిమాండ్ చేశారు.



# తెలంగాణ ప్రజల ఆస్తి కరిగిపోతోంది

మొదటిపేజీ తరువాయి

శ్రీలత ప్రేమ్ గౌడ్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆమెకు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో భూముల ధరలు భారీగా పెరిగాయని, రూ.5 లక్షల విలువ గల భూమి రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షలకు చేరిందన్నారు. కానీ, రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ స్తంభించిపోయిందని, రెండేళ్లలోనే అంతా తొక్కిపెట్టాడని విమర్శించారు. ఇప్పుడు ప్రజలు అప్పులు చేసి ఆస్తులు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా తెలంగాణ ప్రజల కోసం పని చేసిందని చెప్పారు. 2014కు విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉండేవని, కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఆ సమస్యలను పరిష్కరించి, అందరికీ మంచి విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు, పార్కులు నిర్మించామని, కరోనా కాలంలో కూడా 40 లింక్ రోడ్లు ఏర్పాటు చేశామని చెప్పారు. తమ అధికారాన్ని ప్రజల మేలు కోసమే వాడుకున్నామని ఆయన అన్నారు.

కాంగ్రెస్ నేతలు అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ఎన్నికల ముందు అరచేతిలో స్వర్గం చూపించారని, రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. దేవుళ్లు, సోనియా, రాహుల్ గాంధీల పేర్లు చెప్పి ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని చెప్పి, ఇప్పుడు ఏమీ చేయడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు రైతుబంధు కింద 70 లక్షల మందికి రూ.73 వేల కోట్లు ఇచ్చామని, అగ్రవర్ణాలకు కూడా మేలు జరిగిందని కేటీఆర్ చెప్పారు. పెన్షన్‌ను రూ.200 నుంచి రూ.2,000 వరకు పెంచామని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు పెన్షన్ గురించి అడిగితే రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌కు ఒకే భాష తెలుసు, అది బూతుల భాష అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం అప్పుల పాలైందని రేవంత్ పదే పదే చెబుతున్నాడని, కానీ కాంగ్రెస్



నేతలు ఒక్కొక్కరు ఒక్కో లెక్క చెబుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కాగ్ లెక్కల ప్రకారం బీఆర్ఎస్ చేసిన అప్పు రూ.2 లక్షల 80 వేల కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. హైడ్రా పేరిట గరీబుల ఇళ్లు కూల్చేస్తున్నారని, కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇళ్లు మాత్రం కనిపించడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఏమీ సాధించలేదని కేటీఆర్ ప్రశ్నించారు. అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని, మిగిలిన మూడేళ్లలో మంచి పనులు చేయాలని సూచించారు. ఎన్నికల హామీలు అమలు చేయాలని, నిరుద్యోగులు రోడ్లపైకి వస్తున్నారని తెలిపారు. రేవంత్ అశోక్ నగర్ వెళ్లడానికి కూడా భయపడుతున్నాడని, 70 వేల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 10 వేలు కూడా ఇవ్వలేదని విమర్శించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ప్రతి వారం బిల్లులు

మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ పరిధిలో రూ.175 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మొత్తం రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. స్థలం ఉన్న లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**విద్యుత్ వినియోగదారులకు మంత్రి లేఖలు**

రాష్ట్రంలోని సుమారు 83 లక్షల మంది విద్యుత్ వినియోగదారులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యక్తిగత లేఖలు రాశారు. నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలతో పాటు ప్రభుత్వ సందేశం పొందుపరిచిన



ఈ లేఖలను విద్యుత్ అధికారులు స్వయంగా వినియోగదారుల ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారు. విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల ఆధ్వర్యంలో ఈ లేఖల పంపిణీ జరుగుతోంది. ఇందులో 52,82,498 మంది గృహజ్యోతి లబ్ధిదారులు, 30,03,813 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు లేఖలు అందనున్నాయని అధికారులు వెల్లడించారు.

## జల వివాదాలపై సీఎం రేవంత్ ప్రతిపాదన భేష్..

- **జల వివాదాలపై సీఎం రేవంత్ ప్రతిపాదన భేష్..**
- **జల వివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనను స్వాగతిస్తున్నామన్న సీపీఐ రామకృష్ణ**
- **సమస్య పరిష్కారానికి రెండు ప్రభుత్వాలు లోతుగా చర్చించాల్సిన అవసరం ఉందని వెల్లడి**
- **ముఖ్యమంత్రులు ఇద్దరూ సమావేశమై చర్చించాలన్న రామకృష్ణ**



హైదరాబాద్, (ప్రజాస్వరం):

జల వివాదాల పరిష్కారానికి కోర్టులు, కేంద్ర ప్రభుత్వం కాకుండా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించి పరిష్కరించుకోవాలనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనను స్వాగతిస్తున్నామని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు రాష్ట్రాల పురోభివృద్ధి జల వనరులపై ఆధారపడి ఉందని అన్నారు.

కృష్ణా నదిలో ఇప్పటికే డిమాండ్ ఎక్కువగా ఉన్నందున మనం పూర్తిగా గోదావరిపై ఆధారపడాల్సి వచ్చిందన్నారు. కృష్ణా నదీ జలాలను, అదేవిధంగా సముద్రంలోకి వృథాగా పోతున్న వేల టీఎంసీల గోదావరి జలాలను ఏ రకంగా ఉపయోగించుకోవాలనే దానిపై రెండు రాష్ట్ర ప్రభుత్వాలు లోతుగా చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జల వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన బాధ్యత రెండు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.

ఏపీలో ఎన్డీఏ కూటమి, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య వ్యక్తిగత విభేదాలు లేకపోవడం, వారు సుహృద్భావ వాతావరణంలో ఉండటం కలిసి వచ్చే అంశమని పేర్కొన్నారు. దీనిని ఆసరాగా తీసుకుని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటికి పది సార్లు చర్చలు నిర్వహించి జల వివాదాన్ని పరిష్కారం చేసుకోవాలని రామకృష్ణ అన్నారు.

వృథాగా సముద్రంలో కలిసిపోతున్న గోదావరి జలాలను వినియోగించుకుంటే తెలంగాణ ప్రాంతంలో సాగు, తాగు నీరు, ఇతర పారిశ్రామిక అవసరాలు తీర్చడానికి అవకాశం ఉంటుందని, అంతేకాకుండా ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సాగు, తాగు నీరు అందించడానికి ఉపయోగపడుతుందన్నారు. నీటి వివాదాల విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సంయమనం పాటించాలన్నారు. రాజకీయ పార్టీలు ప్రాంతాల వారీగా వైషమ్యాలు రెచ్చగొట్టడం కాకుండా సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవడం మేలని పేర్కొన్నారు. ఈ అంశంపై చర్చించడానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు త్వరలోనే సమావేశం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పవన్ వారి కోసమే వేషం మార్చుకున్నారు

- **పవన్ సనాతన ధర్మం పాటించడం రాజకీయ వ్యూహమేనన్న నారాయణ**
- **మోదీ, అమిత్ షా మెప్పు కోసమే ఈ నినాదం అని విమర్శ**
- **మూడు పెళ్లిళ్లు చేసుకున్న వ్యక్తికి ఆ ధర్మంపై మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్య**
- **గతంలో తనను కమ్యూనిస్టుగా చెప్పుకున్నారని గుర్తు చేసిన నారాయణ**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా చేయడం రాష్ట్రానికి దురదృష్టకరం అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడంపై సీపీఐ అగ్రనేత కె. నారాయణ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ కళ్యాణ్‌కు వ్యక్తిగతంగా సనాతన ధర్మంపై ఎలాంటి నమ్మకం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయన ఈ నినాదాన్ని భుజానికెత్తుకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలైన ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాల ప్రశంసలు పొందడానికే పవన్ తన వేషభాషలను మార్చుకుని సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని నారాయణ విశ్లేషించారు.

పవన్ వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ నారాయణ మరింత ఘాటుగా వ్యాఖ్యానించారు. సనాతన ధర్మంలో విడాకులకు స్థానం లేదని చెబుతూ, మూడుసార్లు వివాహం చేసుకున్న పవన్ కళ్యాణ్ ఆ ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పవన్ జీవన విధానం సనాతన ధర్మ సూత్రాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, అలాంటి వ్యక్తి దాని గురించి ప్రచారం చేసే నైతిక అర్హతను కోల్పోయారని అన్నారు. ఆయన విధానాలు, వ్యక్తిగత జీవితం ఆ ధర్మానికి వ్యతిరేకంగా ఉన్నాయని స్పష్టం చేశారు.

పవన్ కళ్యాణ్ ఒకప్పుడు తనది కమ్యూనిస్టు భావజాలమని చెప్పేవారని, తనతో తరచూ సమావేశమై రాజకీయ అంశాలు చర్చించేవారని నారాయణ తెలిపారు. కమ్యూనిస్టులతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. రాజకీయాల్లో అవకాశాలను బట్టి సిద్ధాంతాలు మార్చే వ్యక్తిగా పవన్‌ను అభివర్ణించారు. ఒకప్పుడు ప్రగతిశీల భావాలు పలికిన వ్యక్తి, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి తిరోగమన భావజాలమైన సనాతన ధర్మాన్ని ప్రోత్సహించడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

పవన్ తన వైఖరిని మార్చుకోకపోతే, అభ్యుదయవాదులైన ప్రజలు ఆయనకు తగిన సమయంలో కచ్చితంగా బుద్ధి చెబుతారని నారాయణ హెచ్చరించారు. తన రాజకీయ వ్యూహంలో భాగంగానే పవన్ కమ్యూనిస్టులకు దూరమై, ఇప్పుడు బీజేపీ అజెండాను అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## జనసేనతో పొత్తు అవసరం లేదు

మొదటిపేజీ తరువాయి

అవసరం లేదని తేల్చి చెప్పారు. ఒకవేళ పొత్తు గురించి ఆలోచించాల్సి వస్తే, అది జాతీయ స్థాయి నాయకత్వం తీసుకునే నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీ ఇక్కడ బలమైన స్థితిలో ఉందని, అధిష్ఠానానికి కూడా ఇదే సమాచారం ఇస్తామని చెప్పారు. మరోవైపు, జనసేన పార్టీ తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్నికలకు నెల రోజులు కూడా లేకపోయినా, సాధ్యమైనంత మేరకు అభ్యర్థులను బరిలో దించుతామని చెప్పారు. పార్టీని, నాయకుడు పవన్ కళ్యాణ్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా తెలంగాణలో కొత్త రాజకీయ విధానాన్ని సృష్టించాలనేది తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఇప్పటికే పార్టీని బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నుంచి వచ్చిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.



# బానిసత్వంతో సోమనాథ్ ప్రాముఖ్యత విస్మరించారు

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ పాలకులను ఉద్దేశించి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను కూడా అప్పటి పాలకులు అడ్డుకున్నారని ఆరోపించారు. మూడు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆదివారం సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సోమనాథ్ ఆలయాన్ని దర్శించాలనుకున్నప్పుడు కూడా అప్పటి ప్రభుత్వాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయని గుర్తు చేశారు.

సోమనాథ్ ఆలయంపై విదేశీ దురాక్రమణదారులు ఎన్నో దండయాత్రలు చేసిన విషయాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఈ ఆలయం ధైర్యం, త్యాగం, దృఢసంకల్పానికి ప్రతీకగా నిలిచిందన్నారు. గజనీ మహ్మద్ సేనలు సోమనాథ్‌ను విధ్వంసం చేసిన దాడికి వెయ్యేళ్లు పూర్తయినా కూడా ఆలయంపై జెండా ఎగురుతూనే ఉందని, అది భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని చెప్పారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ భారతదేశ విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్న మోడీ, ఆ కార్యక్రమంలో పాల్గొనడం తన జీవితంలో మరపురాని జ్ఞాపకమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శౌర్యయాత్రలో ప్రధాని పాల్గొని, ఆలయాన్ని కాపాడేందుకు ప్రాణాలు అర్పించిన వీరయోధులకు నివాళులు అర్పించారు. శౌర్యయాత్రలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. యాత్రలో ప్రత్యేకంగా తీసుకొచ్చిన 108 అశ్వాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆలయం వైపు వెళ్తున్న ప్రధానికి అవి ఎస్కార్ట్‌లా ముందుకు సాగడం ప్రత్యేకంగా కనిపించింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు 'మోడీ.. మోడీ' అంటూ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు.


ఇదిలా ఉండగా సోమనాథ్ ఆలయంపై దాడికి వెయ్యేళ్లు పూర్తైన సందర్భంగా ప్రధాని మోడీ ఇటీవల ప్రత్యేక వ్యాసం రాసిన విషయం తెలిసిందే. 1026 జనవరిలో గజనీ మహ్మద్ క్రూరమైన దండయాత్ర చేసి ఆలయాన్ని ధ్వంసం చేశాడని, అనంతరం పునరుద్ధరణ తర్వాత 1951 మే 11న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో ఆలయాన్ని భక్తుల కోసం తిరిగి తెరిచారని ఆ వ్యాసంలో వివరించారు. ప్రతిసారి దాడులు జరిగినప్పుడు ఆలయాన్ని కాపాడేందుకు ప్రజలు ముందుకు వచ్చారని, కొందరు ప్రాణత్యాగం కూడా చేశారని ప్రధాని గుర్తు చేశారు.



## ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించండి

**మొదటిపేజీ తరువాయి**

ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతుల్లో టన్నెల్ తవ్వకాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మిగిలిన 9.8 కిలోమీటర్ల సొరంగ మార్గంలో భూగర్భ పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయిందని అధికారులు మంత్రికి వివరించారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రత్యేక సపోర్ట్ సిస్టమ్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గాల్లో ఒకటైన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. సొరంగ పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి



25 శాతం అదనపు జీతాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన వల్లే ఎస్ఎల్‌బీసీ పనులు ఆలస్యం అయ్యాయని మంత్రి విమర్శించారు. ఈ ప్రాజెక్టును పూర్తిచేసి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేయడంతో పాటు ఫ్లోరోసిస్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## చరిత్ర సదస్సు లో ఆదిలాబాద్ జిల్లా ప్రదేశాల ప్రసంగం

**ఆదిలాబాద్ జిల్లా జనవరి 11 (ప్రజాస్వరం)**

కొత్త తెలంగాణ చరిత్ర బృందం ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన తెలంగాణ పునర్దర్శనం సదస్సులో అదిలాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల గురించి వివిధ చరిత్రకారులు ప్రస్తావించడం జరిగింది. ముఖ్యంగా 2023 లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కట్కం మురళి స్థానిక రిపోర్టర్ గంగాధర్ తో కలిసి పొచ్చేర వాటర్ ఫాల్స్ సమీపంలో ఆదిమానవుల పరికరాల సేకరణ సమయంలో జలపాతం క్రింద మరియు పైన ప్రాకృతిక శిల్పాలను గుర్తించారు. అదేవిధంగా గతంలో అదిలాబాద్ జిల్లాకు చెందిన డాక్టర్ ఏలియా గారు గుడిహత్నూర్ మండలంలోని రాంపూర్ సమీపంలో రామాలయం ప్రక్కన ఉన్న ప్రాకృతిక శిల్పాలను గుర్తించారు. ఈ రెండు ప్రాంతాలలోని ప్రాకృతిక శిల్పాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ చకిలం వేణుగోపాల రావు గారు తన భారత దేశ ప్రాకృతిక శిల్పాలు అనే అంశంలో పొందుపరుస్తూ ప్రసంగించారు ఇవి ఆరు కోట్ల సంవత్సరాల క్రితం భూమి లోపట ఉన్న శిలా ద్రవం భూమి ఉపరితలానికి వచ్చి ప్రాకృతిక శిల్పాలుగా ఏర్పడినాయని పేర్కొన్నాడు ఇవి దేశంలో అరుదైన ప్రాకృతిక శిల్పాలు అని వీటిని పరిరక్షించి ఈ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నాడు. అదిలాబాద్ జిల్లాలోని బజార్హత్నూర్ మండలంలో గిర్నూర్ గ్రామ సమీపంలో ఉన్న బోస్రా నది మెలికల్లో నిర్మించిన కనకాయి కోట గురించి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కటకం మురళి గారు ప్రసంగించారు. అతి ప్రాచీనమైన చరిత్ర కలిగిన ప్రదేశాలలో కనకాయి ఒకటి అని పేర్కొన్నాడు. ఈ ప్రాంతం గురించి అనేక మంది చరిత్రకారులు పరిశోధన చేసినారని, ఇది వ్యూహాత్మక జలదుర్గమని ఇటువంటి కోట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కడ లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది శిథిలమైనప్పటికీ ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని కోరినాడు.



## కనకాయి కోట పై పత్ర సమర్పణ

**ఆదిలాబాద్ జిల్లా జనవరి 11 (ప్రజాస్వరం)**

కొత్త తెలంగాణ చరిత్ర బృందం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన చరిత్ర పునర్దర్శనం సదస్సులో ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కట్కం మురళి ''కనకాయి కోట''పై పత్ర సమర్పణ చేసినాడు. కనకాయిలో క్రీస్తుపూర్వం పదవ శతాబ్దం నుంచి మానవుడు నివసించిన ఆనవాళ్లు ఉన్నాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోటలపై PHd చేసి ఈ కోటపై సమాచారం ను సేకరించినట్లు వివరించాడు. మధ్యయుగంలో ఈ ప్రాంతంను బీర్షా షా అను గోండురాజు పరిపాలించినట్లు అతనికి అర్కాయి, గిరిజాయి, భూతాయి, కనకాయి అను నలుగురు కుమార్తెలు ఉండేవారని ప్రస్తుతం ఆ నలుగురు కుమార్తెల పేరు మీద నాలుగు గ్రామాలు ఉన్నట్లు, చిన్న కుమార్తె కనకాయిని రాణిగా చేసే ఆమె పేరు మీదనే కోటను నిర్మించినట్లు వివరించాడు. తన కోటను శత్రు దుర్భేద్యంగా ఉండే విధంగా అదిలాబాద్ జిల్లాలోని బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూరు గ్రామానికి 1.5 కిలోమీటర్ల దూరంలో బోస్రా వాగు మెలికల్లో మూడు వైపుల సహజసిద్ధ నీరు ఉన్న ప్రదేశంలో కోటను నిర్మించి మరొకవైపు కూడా శత్రు దుర్భేద్యంగా ఉండే విధంగా 6 ఎకరాల కొలను లేదా గుంతను త్రవ్వి ఆ గుంతలోకి బోస్రా వాగు నీరు వచ్చే విధంగా చేసి చుట్టూ జల రక్షణతో పటిష్టమైన భద్రతతో సాంకేతిక పరిజ్ఞానంతో ఆ కాలంలోనే అద్భుతమైన కోట నిర్మించినట్లు కటకం మురళి వివరించాడు. ఈ ప్రాంతాన్ని బీబీసీ న్యూస్ బృందం మరియు 2008లో కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులైన కల్వకుంట్ల కవిత మరియు శ్రీ రామోజీ హరగోపాల్, కుర్ర జితేంద్ర బాబు, జై కిసాన్ మొదలుకు చారిత్రకారులు సందర్శించినారని పేర్కొన్నాడు. ఈ చరిత్ర సదస్సులో పాల్గొన్న దక్కన్ ల్యాండ్ పత్రికా అధినేత మణికొండ వేద కుమార్ గారు మరియు ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు గారు మరియు సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ గారు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ చకిలం వేణుగోపాలరావు గారు డాక్టర్ కటకం మురళి గారిని అభినందించారు



## తూప్రాన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం ఖాయం...

**తూప్రాన్ జనవరి 11 (ప్రజా స్వరం )**

తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల తో వర్గల్ మండలం నాచారం ఓ ఫంక్షన్ హల్ జరిగిన సమావేశం లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాల్గొన్నారు సమావేశం నర్సారెడ్డి మాట్లాడుతు తూప్రాన్ మున్సిపాలిటీలో ని 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచి చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటాం అని ఆయన అన్నారు ప్రతి కార్యకర్త సైనికుడి లా కష్టపడి అభ్యర్థులను గెలిపించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు బుద్ధి చెప్పాలన్నారు ఫామ్ హౌస్ కె పరిమితం అయినా కేసీఆర్ రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశం లో పల్లెర్ల రవీందర్ గుప్తా భగవాన్ రెడ్డి కోడిప్యాక నారాయణ గుప్తా శ్రీశైలం గౌడ్ దీపక్ రెడ్డి నాగరాజు గౌడ్ మామిండ్ల కృష్ణ నంద్యాల శ్రీనివాస్ అనిల్ ఉమర్ తదితరులు హాజరయ్యారు





## బీజేపీలో చేరిన యువకులు

**గజ్వేల్ / కుకునూరు పల్లి (ప్రజాస్వరం) :**

భారతీయ జనతా పార్టీ కుక్కునూరు పల్లి మండల శాఖ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాయవరం గ్రామం నుంచి యువత పెద్ద ఎత్తునా గౌరవ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరీ శంకర్ ముదిరాజు గారు మరియు మండల కోశాధికారి మలిపెద్ది రమేష్, మండల కార్యదర్శి రాగం రమేష్ యాదవ్, రాయవరం గ్రామం సీనియర్ నాయకుడు ఆత్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- **సర్పంచ్ యాదగిరి**

**శివ్వంపేట, జనవరి 11 ( ప్రజా స్వరం ) :**

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని శభాష్ పల్లి సర్పంచ్ అయ్యగారి యాదగిరి అన్నారు. సంక్రాంతి సందర్భంగా శివ్వంపేట మండలం శభాష్ పల్లి గ్రామంలో ఆదివారం వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అన్ని రకాల క్రీడాల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. క్రీడాకారులకు తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బాపూజీ యూత్ సభ్యులు, యువత పాల్గొన్నారు.



## మార్పు కోసం యువత రాజకీయాలకు రావాలి..

- **కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాల మోసాలను ఎండగడుదాం**
- **మూడు చౌరస్తా ల సుందరీకరణ పనులు శూన్యం...**
- **నిజాం చక్కెర కర్మాగారానికి కమిటీతో సరిపెట్టిన కాంగ్రెస్....**
- **జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మాందాపురం సతీష్....**

**మెదక్ జనవరి 11 (ప్రజా స్వరం)**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మెదక్ పట్టణంలో బీజేపి పార్టీ సత్తా చాటాలని, మెదక్ పట్టణ మార్పు కోసం యువతరం ముందుకు రావాలని మెదక్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మాందాపురం సతీష్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ జిల్లా బీజేవైఎం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ ను మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాల పేరా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అబద్ధపు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ కి మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి బీజేపి పార్టీ చెపుతుందని ఆయన తెలిపారు. అంతే కాకుండా మెదక్ పట్టణంలో మూడు చౌరస్తాల సుందరీకరణ పనులు మాటలకు మాత్రమే పరి మితం అయ్యాయని, మెదక్ పట్టణంలో అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అక్క ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ అన్నదమ్ముళ్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండి పడ్డారు. మెదక్ బల్దియా ఎన్నికల్లో యువతరంలో మార్పు రావాలని, మెదక్ బల్దియా పై యువతరం బిజేపీ జెండాను ఎగరేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోకేష్, ఆంజనేయులు, సంగీత, బబ్లు, సాయిచరణ్, ఆష్లం సాయి కళ్యాణ్, శశాంక్, తో పాటు బిజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



## మల్కాపూర్ లో 383వ స్వచ్ఛభరత్

**తూప్రాన్ జనవరి 11 (ప్రజా స్వరం ) ప్రతినిధి**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 383 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఈరోజు 1 వార్డు లో చేపట్టడం జరిగింది. పిచ్చి మొక్కలను తొలగించి, ప్లాస్టిక్ ను ఏరివేయడం జరిగింది. మజీద్ వద్ద ముళ్ల కంపను తొలగించి, డోజర్ సహాయంతో మట్టిని తొలగించడం జరిగింది. ఐజెల్ ప్లాంట్ వద్ద గల అలాగే మినీ ట్యాంకును శుభ్రపరచడం జరిగింది.చీపుర్లతో సిసి రోడ్లను శుభ్రం చేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉప సర్పంచ్ పల్లెపాటి స్వామి, వార్డు సభ్యులు, సరితా పరమేష్ గౌడ్, జిన్న కృష్ణ, పిట్ల వేణు, మాధవి స్వామి,మేకిన్ యువత, అంగన్వాడి టీచర్లు లావణ్య, స్వర్ణలత, ఆశ వర్కర్ ఇందిరా, నాయకులు చెన్నయ్య, జింక శేఖర్, జిన్న విట్టల్ ,పెంటా రెడ్డి, జిన్న స్వామి, పంచాయతీ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి.

- **రాయవరం యువతకు వాలీబాల్ కిట్ అందజేసిన సర్పంచ్ రమేష్ గౌడ్**

**గజ్వేల్, జనవరి 11 (ప్రజాస్వరం):**

గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని రాయవరం గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం గ్రామంలోని క్రీడా మైదానంలో యువతకు ఆయన సొంత ఖర్చులతో ఎల్ఈడి లైట్స్ వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, గ్రామీణ యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామంలో క్రీడాకారులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. సర్పంచ్ చేసిన ఈ ఆర్థిక సాయానికి గ్రామ యువత హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ , వార్డ్ మెంబర్లు, తాజా మాజీ సర్పంచ్, BRS ప్రెసిడెంట్ , BRS నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ టికెట్ ఇస్తే గెల్చివస్తా....

- **బండ నాగరాజు**

**తూప్రాన్ జనవరి 11(ప్రజా స్వరం)**



తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల లో బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తే గెలిచి వస్తా అని బండ నాగరాజు యాదవ్ వెల్లడించారు. నాగరాజు మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. పార్టీ పెద్దలు అవకాశం ఇస్తే ఎన్నికల్లో నిలబడి ప్రజల సమస్య లు పరిష్కారం చేస్తూ ప్రజల మధ్య లో ఉంటా అని ఆయన ఉద్యమంలో .గజ్వేల్ నియోజకవర్గం నుండి కేసీఆర్ గెలుపుకు కష్టపడి పనిచేశానని నాగరాజు తెలిపారు రిజర్వేషన్ ప్రకారం ఏ వార్డులోనైనా పోటీకి సిద్ధాంగా ఉన్నట్లు నాగరాజు తెలిపారు

## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన లక్ష్మీ ఫౌండేషన్

**గజ్వేల్,జనవరి 11 (ప్రజాస్వరం):**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ గ్రామంలో గత వారం క్రిందట అనారోగ్యంతో కాటు మల్లమ్మ మరణించినారు. విషయం తెలుసుకున్న తాజా మాజీ కౌన్సిలర్,లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మార్కంటి కనకయ్య ముదిరాజ్ మృతురాలి కుటుంబానికి పరామర్శించి మనోధైర్యం కల్పించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో తిమ్మకపల్లి ముదిరాజ్ సంఘం అధ్యకులు కాటు జైరాములు,బిఆర్ఎస్ యూత్ నాయకులు కాటు కళ్యాణ్,మరియు బిఆర్ఎస్ నాయకులు కొనమైన రాజు తదితరులు పాల్గొన్నారు



## వివేకానంద స్వామి జయంతి కి పిలుపు....

**తూప్రాన్ జనవరి 11( ప్రజా స్వరం )**
**పూర్ణరాజు గౌడ్ ప్రతినిధి**

తూప్రాన్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వివేకానంద విగ్రహ వద్ద జయంతి రేపు సోమవారం జరిగే ఉత్సవాలుకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఆహ్వానం అందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ కొక్కొండ దీపక్ రెడ్డి శివ్వయ్య వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు వివేకానంద జయంతి కార్యక్రమనికి పట్టణ యువకులు విద్యావంతులు హాజరు కావాలని కోరుచున్నారు



# క్షీరసాగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు







- **క్షీరసాగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు**
- **సంస్కృతి సంప్రదాయాలను చాటేలా వైవిధ్య రూపాల్లో ముగ్గులు వేసిన మహిళలు**

**గజ్వేల్,ములుగు జనవరి 11 (ప్రజాస్వరం):**


క్షీరసార్ ముగ్గుల పోటీలు చూస్తే భీమవరంలో ఉన్నట్లుగా తలపిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు.సంక్రాంతి సంప్రదాయాలు చాటేలా విభిన్న రూపాల్లో రంగు రంగుల ముగ్గులు వేశారు మహిళలు. మహిళలను ప్రోత్సహించి ఇంత గొప్ప పోటీలను నిర్వహించిన నిర్వహకుడు రాజును అభినందించారు గ్రామస్తులు. ములుగు మండలం క్షీరసాగర్ లో ఆదివారం సంక్రాంతి పండగ సంబరాలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను కేబుల్ టీవీ అశ్వినీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు గ్రామంలోని మహిళలు, యువతులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున తరలివచ్చి వైవిధ్య రూపాల్లో ముగ్గులు వేశారు. దీంతో వీధులు ఈరోజే సంక్రాంతినీ పండుగను తలపించాయి. కాగా మన సంక్రాంతి,సంప్రదాయాలు చాటే విధంగా ముగ్గులు వేసిన యువతి నందినికి మొదటి బహుమతి దక్కింది,కాయితీ మానస,స్రవంతికి రెండో బహుమతి,గడ్డమీది లావణ్యకు మూడో బహుమతితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని అందజేశారు. మహిళలకు సంప్రదాయాలు గుర్తుకు వచ్చేలా, ఇంటి ముందు ముగ్గులను వేసుకునే వారిని ప్రోత్సహించేలా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. సంక్రాంతి అంటేనే ముగ్గులు అని, మా గ్రామంలోని అక్క చెల్లెల కళ్లలో ఆనందం చూసేందుకే ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని పోటీల నిర్వాహకుడు రాజు తెలిపారు. మన సంస్కృతి,సంప్రదాయాలు గుర్తు చేసేలా ముగ్గుల పోటీలకు తరలివచ్చిన వారందరికీ సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు నిర్వాహకుడు రాజు.ఈ కార్యక్రమంలో నాయకులు కొన్యాల నరసింహా రెడ్డి,ఇర్కుల ఆనంద్ కుమార్,నల్ల శ్రీను,బొగ్గుల నరేందర్, బొగ్గుల అశోక్ మహేష్,బొగ్గుల నర్సింలు,బొగ్గుల రవి,పాండల రవి,బహిలంపూర్ రవి, కాయితీ అశోక్ మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు..




## పేరు మార్పు కు రాద్ధాంతం అవసరమా...

- **మోడీ తో అభివృద్ధి సంక్షేమం సాధ్యం... విబిజి రాంజీ లో 125 రోజుల పని దినాలు...**
- **బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత...**

**మెదక్ జనవరి 11 (ప్రజా స్వరం)**



ప్రజల కోసం ఆర్థిక వ్యవస్థను మార్చడం కోసం, మహిళా సాధికారత కోసం వారి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం కోసం విబిజి రాంజీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణీత అన్నారు. మెదక్ జిల్లా కేంద్రం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో నాగరికతలో ఆర్థిక వ్యవస్థ మార్పులు జరుగుతాయో దానికి అనుగుణంగా సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ పథకాన్ని 100 రోజుల నుండి 125 రోజులకు మార్చడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తూ దేశాన్ని అభివృద్ధి బాటలో ముందుకు సాగిస్తున్నారని అన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా దేశాలన్నీ ఆశ్చర్యపోయే విధంగా భారతదేశం వైపు చూస్తున్నాయన్నారు. బిజెపి చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రతిపక్ష నాయకులు దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ పేరు మార్పులు చేయడంలో కూడా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నీలం మధు, నర్సారెడ్డి లను కలిసిన : రాగుల రాజు


**జగదేవ్ పూర్, జనవరి11, (ప్రజాస్వరం)**

జగదేవ్ పూర్ చెందిన టిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగుల రాజు ముదిరాజు ఆదివారం మర్కుక్ మండలం వరదరాజ్ పూర్ గ్రామంలో వరదరాజ స్వామి ఆలయంలో మెదక్ ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మరియు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు.



## యువతకు మార్గదర్శి వివేకానంద

**హైదరాబాద్, జనవరి 11 ప్రజా స్వరం**





వివేకానంద అంటే ఒక వెలుగు
స్వామి వివేకానంద ఒక మార్గదర్శి
భరతావనిలో యువతకు మాట వివేకనంద
ఆధ్యాత్మికకు ఆచరణ వివేకానంద !!!
భారతదేశ గొప్పతనాన్ని చాటిన గొప్ప వక్త
భారతదేశ ఖ్యాతి ఎలుగెత్తి చాటిన వివేకనంద
వివేకానంద ఒక అంటే వివేకవంతుడు
భారతదేశానికి ఆణిముత్యం స్వామి వివేకానంద!!!
యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద
ఆయన మాటలే ఒకతుట
తన మాటలు ధైర్యాన్ని నింపుతాయి
భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన గొప్ప వ్యక్తి!!!
భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పిన వివేకానంద
దేశానికి యువతే పట్టుకొమ్మలు అని చాటి చెప్పిన వివేకానంద
వివేకానంద జన్మదినం జాతీయ యువజన దినోత్సవం!!!

**రచన :-**
**దేవులపల్లి రమేశ్,(కవి &రచయిత )**
**నంగునూర్, సిద్దిపేట జిల్లా**
**చరవాణి :-9963701294**

## ఆకట్టుకున్న మహిళల ముగ్గుల పోటీలు..

- **విజేతలకు బహుమతుల అందజేత**

**గజ్వేల్/వర్గల్ జనవరి 11 (ప్రజాస్వరం):**

వర్గల్ మండల పరిధిలోని శేరిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యర్ర పావని మోహన్ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ సంక్రాంతి ప్రకృతి పండుగ కాగా, మహిళలు రంగురంగుల రంగవల్లులతో సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబింపచేసినట్లు స్పష్టం చేశారు. ఇలాంటి పోటీలు గ్రామీణ సాంప్రదాయాలను మరింతగా వెలుగులోకి తెస్తాయని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ చాటిన మహిళలకు కార్యక్రమ నిర్వాహకులు బహుమతులు అందజేయగా, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన జిహెచ్ఎంసి డివిజన్ ఏర్పాటు చేయాలి:ఎడ్ల రమేష్

అమీన్ పూర్, జనవరి11 (ప్రజా స్వరం)

నూతనంగా జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన అమీన్పూర్ మండలంలోని కిష్టారెడ్డిపేటను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. ఈ నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపాలిటీలో కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేయడం తీవ్ర అన్యాయం అని బీజేపీ రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్ విమర్శించారు. జిహెచ్ఎంసి పరిధిలో 20 వేల ఓట్లతోనే డివిజన్లు ఉన్న ప్రాంతాలు ఉండగా, అమీన్పూర్ మండలానికి వివక్ష ఎందుకు చూపుతున్నారని ప్రశ్నించారు. అమీన్పూర్ మండలంలోని ఎనిమిది పంచాయితీలను కలుపుకొని కిష్టారెడ్డిపేట కేంద్రంగా వెంటనే నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని బీజేపీ తరఫున డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు,



అమీన్ పూర్ మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ హాజరై ఉద్యమానికి మద్దతు తెలిపారు. ప్రజల అభిలాషను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు.

# సమస్యల ను వివరించిన జర్నలిస్టు నాయకులు...

మెదక్ జనవరి 11 (ప్రజా స్వరం)

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆదివారం హైదరాబాద్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా తరపున టియూడబ్ల్యూజేయు అధ్యక్షులు మహ్మద్ ఇంతియజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ అలీ పాల్గొని జర్నలిస్టుల పలు సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఎతేమాద్ ఉర్దూ పత్రిక చీఫ్ బ్యూరో సుజావుద్దీన్ ఇఫ్తెఖారీ నీ మర్యాదపూర్వకంగా కలిశారు.



# అడవి జంతువు మాంసం స్వాధీనం



- డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కుత్బుద్దీన్

రామాయంపేట. జనవరి. 11. (ప్రజాస్వరం)

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల, దంతేపల్లి గ్రామాలలో ఫారెస్ట్ అధికారులు ఆదివారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. కాట్రియాల అడవి ప్రాంతంలో వన్యప్రాణులకు వేటాడుతున్న పదిమందిని అదుపులోకి తీసుకున్నారు, వారి నుండి వన్యప్రాణుల వేటాడేందుకు ఉపయోగించే వలలు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు దంతపల్లి గ్రామంలో ఒక ఇంట్లో అడవి జంతువు మాంసం విక్రయిస్తున్నారన్న సమాచారంతో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కుత్బుద్దీన్ తనిఖీలు చేపట్టారు.. ఈ తనిఖీలలో అడవి జంతువు సాంబ మాంసంను స్వాధీనం చేసుకున్నారు. చాకలి స్వామి అనే వ్యక్తిని అదుపులో తీసుకోగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్టు తెలిసింది. మాంసం తో పాటు చాకలి స్వామిని మెదక్ ఫారెస్ట్ కార్యాలయానికి తరలిస్తున్నట్టు అధికారులు తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే చట్టప్రకారం చర్య తీసుకుంటామని హెచ్చరించారు



# మా ఊరికి శ్వాస హక్కు కావాలి

- హెటెరో మూసివేయాలి దోమడుగు గ్రామస్తుల గర్జన

గుమ్మడిదల, జనవరి 11(ప్రజా స్వరం)



దోమడుగు గ్రామస్తులు హెటెరో యూనిట్-1 కాలుష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం రిపోర్టులు కాదు మా బతుకులు నిలిచేలా చర్యలు కావాలి అంటూ గట్టిగా నినదించారు. కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పంటలు నష్టపోతున్నాయని, పశువులు చనిపోతున్నాయని, మహిళలు-పిల్లలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. “జీవించే గాలి, తాగే నీరు మా హక్కు” అని ఆవేదన వ్యక్తం చేశారు. పీసీబీ ఇచ్చే నివేదికలతో సమస్య పరిష్కారం కాదని, 2013 నుంచి ఇప్పటి వరకు చర్యల్లో మార్పు లేకపోవడం చేతకానితనానికి నిదర్శనమని నేతలు మండిపడ్డారు. “హెటెరో యూనిట్-1 తక్షణం మూసివేయాలి... ఇక మాకు మాటలు వద్దు” అని స్పష్టం చేశారు. కాలుష్య సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే మున్సిపల్ ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. “సమస్య తీర్చని ప్రజాప్రతినిధులు మా ఊరికి ఓట్ల కోసం రావొద్దు” అని ప్రకటించారు. టీపీ జేఏసీ, క్లయిమేట్ ఫ్రంట్ నాయకులు గ్రామానికి చేరి పోరాటానికి మద్దతు తెలిపారు. హెటెరో మూసివేత జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని కాలుష్య వ్యతిరేక పోరాట సమితి ప్రకటించింది.

# మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాల్లో మెగా రక్తదాన శిబిరం

గుమ్మడిదల, జనవరి11 (ప్రజా స్వరం)


వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గుమ్మడిదలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న థలసీమియా వ్యాధి పిల్లలు, గర్భిణీ స్త్రీల కోసం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదారి అంజి రెడ్డి, సినీ కళాకారిణి కరాటే కళ్యాణి, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు సరెడ్డి బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మూడుచింతల నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యువత పెద్దఎత్తున పాల్గొని సేవాస్ఫూర్తిని ప్రదర్శించారు. మొత్తం 37 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వచ్ఛంద రక్తదానం ప్రాణాలను రక్షించగల మహత్తర సేవ అని పేర్కొన్నారు.



# కిష్టారెడ్డిపేటకు డివిజన్ ఏర్పాటు చేయకపోతే... ఛలో బల్దియా: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్, జనవరి 11(ప్రజా స్వరం)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బల్దియా డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆరోపించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో 1,20,000 ఓటర్లు, మూడు లక్షల జనాభా ఉన్నప్పటికీ కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం అన్యాయమని మండిపడ్డారు. కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. కిష్టారెడ్డిపేట డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అమీన్పూర్ పరిధిలో కనీసం నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాల్సిందే. పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి జరిగాలంటే 25-30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఉండాలి” అని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సర్వేలు, అభిప్రాయాలు తీసుకోకుండా కేవలం గూగుల్ మ్యాప్స్ ఆధారంగా డివిజన్లు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని లేనిపక్షంలో వేలాది మందితో కలిసి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు. సంక్రాంతి అనంతరం అఖిలపక్ష బృందంతో మరోసారి సమావేశమై తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష బృందం సభ్యులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.





# మెదక్ సీఎస్ఐ చర్చ్ భక్తుల రద్దీ...

మెదక్ జనవరి 11 (ప్రజా స్వరం)

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సీఎస్ఐ చర్చ్ మహాదేవాలయంలో ఆదివారం ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ బీటర్ ఇంచార్జ్ శాంతయ్య భక్తులకు దైవ సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చిన క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన క్రైస్తవ భక్తులు, పర్యాటకులతో సందడిగా మారింది. ఈ తరుణంలో ముందుగా చర్చ్ ముందు భాగంగా లో గల సిలువ వద్ద కొబ్బరి కాయలు కొట్టి, కొవ్వొత్తులు వెలిగించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్చ్ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# పూర్వ విద్యార్థులు సర్పంచ్ కు సన్మానం

తూప్రాన్ జనవరి 11( ప్రజా స్వరం )

తూప్రాన్ మండలం మల్కాపూర్ సర్పంచ్ గా ఎన్నికైన పంజాల ఆంజనేయులు గౌడ్ పూర్వ విద్యార్థులు మాసాయిపేట మండల కేంద్రంలోని ఓ రిసార్ట్ లో 199293 ఎస్.ఎస్.సి చదువుకున్న స్నేహితులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామ సర్పంచిగా ఎన్నికైన పంజాల ఆంజనేయులు గౌడ్, మాసాయిపేట ఉప సర్పంచ్ గా ఎన్నికైన పసుల వెంకటేష్ ను సహచర మిత్రులు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు పొందాలని స్నేహితులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మాసాయిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బండారు రాములు యాదవ్, R. ఆర్మీ నర్సింలు, సాయిబాబా గౌడ్, రవి గౌడ్, బాల మల్లయ్య, నాగిరెడ్డి, కే నర్సింలు, సంతోష్ సంతోష్ కుమార్ గుప్తా, మందుల నర్సింహులు పాల్గొన్నారు.



# శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి పల్లకి సేవ

- గుమస్తానగర్- షావుకార్ పేట్ లలో ఆధ్యాత్మిక వాతావరణం

తాండూరు, జనవరి 11 (ప్రజా స్వరం):

తాండూరు పట్టణంలోని వార్డు నెంబర్ 26 గుమస్తానగర్ సౌకర్ పేట్ లలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే వార్డు నెంబర్ 26లో వెలసిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయ జాతర సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. వేద మంత్రోచ్ఛాణాలు, డప్పు వాయుధ్యాలు, సన్నాయి శ్లోకాలతో పురవీధుల లో ఆదివారం శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ మాంఖల్ రాఘవేందర్, గాజుల శాంతి కుమార్, పర్యాద రామకృష్ణ, రజక నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కు తీర్చుకున్న సర్పంచ్ అశోక్‌రెడ్డి

- **తిమ్మక్కపల్లి నుంచి నాచారం దేవస్థానం వరకు పాదయాత్ర**

**దౌల్తాబాద్, జనవరి 11( ప్రజాస్వరం ):**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధిస్తే స్వగ్రామమైన తిమ్మక్కపల్లి నుంచి వర్గల్ మండలం నాచారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేసి మొక్కులు చెల్లించుకుంటానని మొక్కిన సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం తిమ్మక్కపల్లి గ్రామ సర్పంచ్ సత్తు అశోక్‌రెడ్డి తన మొక్కును నెరవేర్చుకున్నారు. ఆదివారం ఉదయం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాచారం దేవస్థానం వరకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు స్వామివారికి చేసిన ప్రార్థనల మేరకు గెలుపు అనంతరం మొక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు. గ్రామస్తులంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి సర్పంచిగా గెలిపించిన గ్రామస్తుల రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. చిన్న వయసులోనే సర్పంచిగా అవకాశం కల్పించిన గ్రామ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ గ్రామస్తుల సేవకు అంకితమవుతానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సహకారంతో తిమ్మక్కపల్లి గ్రామపంచాయతీని ఆదర్శంగా అభివృద్ధి చేసి మండలానికి మాదిరిగా నిలుపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు చింత వెంకటి తదితరులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### చైనా మాంజా వాడినా, అమ్మినా
# కఠిన చర్యలు తప్పవు

- **రాయపోల్ ఎస్ఐ కుంచం మానస హెచ్చరిక**

**దౌల్తాబాద్, జనవరి 11 ( ప్రజాస్వరం**

ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణనష్టం సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో చైనా మాంజా నిల్వలు, విక్రయ కేంద్రాలపై ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి చైనా మాంజాను వాడినా లేదా అమ్మినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉంచాలని సూచించారు. నిబంధనలను పాటిస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుంచి ప్రాణ భద్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా వినియోగం లేదా విక్రయం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య, కానిస్టేబుల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




### నూతన జిహెచ్ఎంసి డివిజన్ ఏర్పాటు చేయాలంటూ
# రిలే నిరాహార దీక్ష 2వ రోజు కొనసాగింపు

**అమీన్ పూర్, జనవరి11 (ప్రజా స్వరం)**

నూతనంగా జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన అమీన్పూర్ మండలంలోని కిష్టారెడ్డిపేటను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజు ఉత్సాహంగా కొనసాగింది. అమీన్పూర్ మున్సిపాలిటీలో కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేయడం తీవ్ర అన్యాయం అని నాయకులు మండిపడ్డారు. జిహెచ్ఎంసి పరిధిలో 20 వేల ఓట్లతోనే డివిజన్లు ఉన్న ప్రాంతాలు ఉన్నప్పటికీ, అమీన్పూర్‌పై వివక్ష ఎందుకు అంటూ ప్రశ్నించారు. అమీన్పూర్ మండలంలోని ఎనిమిది గ్రామపంచాయితీలను కలుపుకొని కిష్టారెడ్డిపేట కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటే ప్రజాభిలాష అని స్పష్టం చేశారు. ఈ నిరాహార దీక్షకు అమీన్పూర్ జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దండు రమేష్ యాదవ్ బృందంతో హాజరై మద్దతు తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీక్షకు ఏఐపిసి జిల్లా అధ్యక్షులు సాయి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుధాకర్, జయవర్ధన్, రాజశేఖర్, నరేష్, సాయి గౌడ్ తదితరులు హాజరై మద్దతు తెలిపారు.




# పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న...
# బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం...

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**మెదక్ జనవరి 11 (ప్రజా స్వరం)**




పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. వొడ్డె వొబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వొడ్డె వొబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వోబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు దుపట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ఆరాధ్య దైవం, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు వొడ్డె వొబన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. వొడ్డె వొబన్న సామాజిక సమానత్వం, శ్రమ విలువలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ గౌడ్, జిల్లా సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గ సాయిలు జిల్లా గౌరవ అధ్యక్షులు పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు ఎల్లయ్య నాయకులు, సంపంగి, వల్లెపు శ్రీను,బిక్షపతి, నర్సింలు, మధు, ఎల్లం, శ్రీశైలం, వెంకట్, సంతోష్, అశోక్ రమేష్ పాపయ్య, వెంకట్, మహేష్, రాజు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, వొడ్డె సంఘ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితా పరిశీలించిన కలెక్టర్...

**మెదక్ జనవరి 11 (ప్రజా స్వరం)**

మున్సిపాలిటీ ఓటర్ జాబితా పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం జిల్లా కేంద్రంలో గల మున్సిపాలిటీని సందర్శించారు. అనంతరం ఓటర్ జాబితాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ ఏ సమయంలోనైనా విడుదల కావచ్చని దానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. ఓటర్ జాబితా తయారీలో ఎన్నికల నిబంధనలను పాటించాలని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమస్యలకు తావు లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి టౌన్ ప్లానింగ్ అధికారి భూపతి, మేనేజర్ భవాని, ప్రభాకర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





### ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు
# అనన్య సామాన్యమైనవి

- **కలెక్టరేట్ లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు**
- **జిల్లా బీసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి**

**వికారాబాద్, జనవరి 11(ప్రజా స్వరం):**

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని వికారాబాద్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అనివారి సేవలను కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమాములో ఆయా సంఘాల ప్రతినిధులు, హాస్టల్ వార్డెన్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 19న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో
# మహాధర్నాను జయప్రదం చేయండి

- **తుర్కపల్లి సురేందర్**

**వలిగొండ జనవరి 11(ప్రజాస్వరం):**

దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకువచ్చిన నాలుగు రెబల్ కోడ్లను రద్దు చేయాలని. జనవరి 19న జరిగే యాదాద్రి బోనగిరి జిల్లా కేంద్రం లో జరిగే కార్మిక కర్షక మహా ధర్నా లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి తుర్కపల్లి సురేందర్ కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఆదివారం రోజున వలిగొండ మండలకేంద్రంలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 3సారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులు ను, రైతులను వ్యవసాయ కార్మికులను, పేద వాళ్లు ను ప్రక్కన పెట్టి పెట్టుబడు దారుల ను పెంచి పోషిస్తుదని, ఆధాని, అంబానీ బడా పెట్టు బడుదారుల శ్రేయస్సు కొరకు కార్మికులు ప్రాణాలు త్యాగం చేసి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్ లను తీసుకోచ్చింది. అంతేకాకుండా కార్మికుల కు కనీస వేతనాలు పెంచకుండా పని గంటలు పెంచిందని విమర్శించారు. యుపిఏ ప్రభుత్వం హయాంలో వామపక్షాల ఎంపీ లు తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ను నిరుకార్చడానికి గాంధీ పేరు మార్చడం, నిధులు రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం పై నెట్టి వేసిందని, అంతే కాకుండా రైత ల పొట్ట కొట్టె విద్యుత్ సంస్కరణ లు చట్టం తీసుకో చిందని అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక కర్షకుల పొట్ట గొట్టే చట్టా లను, 4లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలనీ జనవరి 19న జిల్లా కేంద్రం లో జరిగే కార్మిక



కర్షక మహా ధర్నా లో కార్మికులు, రైతు లు, వ్యవసాయకార్మికులు, పేద లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ &వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే. నర్సింహా, హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. జన్ని జంగయ్య భవన నిర్మాణ కార్మిక సంగం వలిగొండపట్టణ అధ్యక్షులు మల్లా బీరప్ప, పోలేపాక. స్వామి, శ్రీరాములు, లలిత, రేణుక, రామలింగం, భానుసుధ, ఇస్తారీ, లక్ష్మయ్య, లక్ష్మమ్మ, జగత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999